కూలిన భారీ వృక్షం

తొలగించిన హైడ్రా. డీఆర్ఎఫ్ సిబ్బంది



మోతీనగర్: మూసాపేట డివిజన్ మోతీనగర్ మానస అపార్టుమెంట్ ప్రధాన గేటు సమీపంలో భారీ వృక్షం ఆదివారం తెల్లవారుజామున నేలకొరిగింది. దీంతో ఉదయం పూట రాకపోకలు సాగించేవారు ఇబ్బంది పడ్డారు. అంతేకాకుండా వాహనం సైతం ధ్వంసమైంది. దీంతో స్థానికులు హైడ్రా, డీఆర్ఎఫ్ సిబ్బందికి సమాచారం అందించారు. వారు సంఘటనా స్థలానికి చేరుకొని కూలిన భారీ వృక్షాన్ని తొలగించారు.

గాలిదొడ్డిలో ఉచిత వైద్యశిబిరం



రాయదుర్గం: ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు అభినందనీయమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రవికుమార్‌యాదవ్ పేర్కొన్నారు. గచ్చిబౌలి డివిజన్‌లోని గాలిదొడ్డిలో సేవా భారతి ఎల్సిహెచ్ గ్రీన్ ల్యాండ్స్ డాక్టర్ ఈశ్వర్‌చందర్ చారిటబుల్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంను ఆయన గచ్చిబౌలి కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డితో కలిసి ఆదివారం ప్రారంభించారు. ప్రతి బస్తీలో ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించాలని వారు సూచించారు. శిబిరంలో పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు, వైద్య బృందం పాల్గొన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి ఎల్లవేళలా కృషి



ఎమ్మెల్యేతో కాలనీవాసులు

కుత్బుల్లాపూర్: నియోజకవర్గ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. ఆదివారం పేట్‌బషీరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యేను కొంపల్లి మున్సిపల్ బ్యాంక్ కాలనీ వాసులు కలిసి సమస్యలు వివరించారు. అంతర్గత రోడ్లు, వీధి దీపాలు, డివైడర్లకు మరమ్మతులు చేయాలని వినతి పత్రం అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 12 ఏళ్ల కాలంలో నియోజకవర్గ వ్యాప్తంగా కోట్లాది రూపాయల నిధులతో అభివృద్ధి పనులు పూర్తి చేశామన్నారు. బ్యాంక్ కాలనీ అభివృద్ధికి తన సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని తెలిపారు. అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో కిట్టు, ఆనంద్, ప్రవీణ్, అభిలాష్, కేవీఆర్, రామభద్ర, రాజు తదితరులు పాల్గొన్నారు.

కరాటే విద్యార్థులకు బెల్ట్ టెస్ట్



కుత్బుల్లాపూర్: కరాటే శిక్షణ ఆత్మస్థైర్యానికి ఎంతో ఉపయోగపడుతుందని బూమ్స్ అకాడమీ మాస్టర్ కృష్ణ అన్నారు. ఆదివారం గాజులరామారం శిక్షణ కేంద్రంలో 'బెల్ట్ గ్రేడింగ్ ఎగ్జామ్' నిర్వహించారు. సుమారు 42 మంది విద్యార్థులు పాల్గొన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని బాచుపల్లి, ప్రగతినగర్‌లతో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు ఉదయం నుంచి మధ్యాహ్నం వరకు పరీక్ష నిర్వహించి ఎల్లో, ఆరెంజ్, గ్రీన్, బ్లూ, బ్రౌన్ బెల్ట్ లను ప్రదానం చేశారు.

సమస్యలపై మాజీ ఎమ్మెల్యేకు వినతి



కుత్బుల్లాపూర్: సమస్యలు పరిష్కరించి ప్రజలకు సుపరిపాలన అందించేందుకు కృషి చేస్తున్నామని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. గాజులరామారం బాలయ్యనగర్ అసోసియేషన్ సభ్యులు ఆదివారం షాపూర్‌నగర్‌లోని నివాసంలో కలిసి సమస్యలు వివరించారు. ఎన్నో ఏళ్లుగా నెలకొన్న డ్రైనేజీ, రోడ్ల సమస్యను పరిష్కరించాలని వినతిపత్రం అందజేశారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు దృష్టికి తీసుకువెళ్లి నిధులు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు గంగారం, ప్రేమ్ కుమార్, బాలాజీ, రవి, వెంకట్, నాగరాజు, శ్రీకాంత్, సీహెచ్ మల్లేష్, రాజు, బాబురావు తదితరులు పాల్గొన్నారు.



కైత్లాపూర్ నుంచి మూసాపేటకు వెళ్లే దారిలో..



ఆంజనేయ నగర్ చౌరస్తాలో గుంతలు పడిన రోడ్డు



ఆంజనేయ నగర్ చౌరస్తాలో కాలనీకి వెళ్లే దారిలో ..

గుంతలమయం.. వాహనదారుల్లో భయం!

అధ్వానంగా రహదారులు

ప్రధాన రోడ్లపై భారీ గుంతలు

నిలిచిన వర్షపునీరు

మూసాపేట: మూసాపేట, బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని రోడ్లు అధ్వానంగా మారాయి. మరమ్మతుల పేరిట తవ్వి మళ్లీ మరమ్మతులు చేయకపోవటంతో భారీ గుంతలు ఏర్పడ్డాయి. అంతేకాక మరమ్మతులు చేసిన గుంతలు కూడా నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడంతో ఇటీవల కురిసిన వర్షానికి భారీగా గుంతలు ఏర్పడ్డాయి. కాలనీలోని అంతర్గత రహదారులు, ప్రధాన రహదారులు అధ్వానంగా మారాయి. చిన్న వర్షం పడ్డ గుంతల్లో నీరు చేరి వాహనాల రాకపోకలతో మరింత పెద్దగా అవుతున్నాయి.

- భరత్‌నగర్ కాలనీలో ఇటీవల రోడ్లు తవ్వి మంచినీటి పైపులైన్స్ పనులు చేశారు. మరమ్మతులు కూడా చేశారు. అయినా ఇటీవల కురిసిన వర్షానికి భారీ గుంతలు ఏర్పడ్డాయి. నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడంతో రోడ్డుకు అడుగడుగునా భారీ గుంతలు ఏర్పడ్డాయి. అంతేకాకుండా చిత్తడిగా ఉండటంతో పాదాచారులు వెళ్లాలన్నా రాకపోకలకు ఇబ్బందిగా ఉంది.
- భరత్‌నగర్ కాలనీలోని కూరగాయల మార్కెట్‌లో ఇటీవల కురిసిన వర్షానికి భారీ గుంతలు ఏర్పడ్డాయి. స్థానికులు గుంతల్లో మట్టి నింపి భారీకేడ్లు ఏర్పాటు చేశారు.
- ఆంజనేయ నగర్ చౌరస్తాలో నాలుగు రోడ్లలో నాలుగు వైపులా రోడ్లపై గుంతలు ఏర్పడ్డాయి. ఇటీవలనే మరమ్మతులు చేసినా వర్షాలకు మరింత అధ్వానంగా మారాయి. అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటించి రోడ్డుకు మరమ్మతులు చేయాలని, కొన్ని చోట్ల నూతన నిర్మాణం చేయాలని కోరుతున్నారు.



భరత్‌నగర్ కాలనీలోని హరిహర క్షేత్రంకు వెళ్లే దారిలోని మూల మలుపు వద్ద రోడ్డు మధ్యలో..



భరత్‌నగర్ కాలనీలో గూడ్స్ షెడ్ రోడ్డు నుంచి కాలనీలోకి వెళ్లే దారిలో..



భరత్‌నగర్ కాలనీ కూరగాయల మార్కెట్‌లో..

నానక్‌రాంగూడలో 'మన్‌కీ బాత్'

రాయదుర్గం: భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రత్యేకంగా నిర్వహించే 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని బీజేపీ గచ్చిబౌలి డివిజన్ నాయకులు ఆదివారం తిలకించారు. నానక్‌రాంగూడలోని బీజేపీ కార్యాలయంలో డివిజన్ అధ్యక్షుడు శివాసింగ్ ఆధ్వర్యంలో నాయకులు ఈ కార్యక్రమాన్ని తిలకించారు. గచ్చిబౌలి డివిజన్‌లో పార్టీని తిరుగులేని శక్తిగా మారుస్తామన్నారు. కార్యక్రమంలో బీజేపీ మహిళామోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వరలక్ష్మీధీరజ్, నాయకులు శ్రీకాంత్‌రెడ్డి, సంజీవ, బబ్లూసింగ్, సురేందర్, దినేష్‌యాదవ్, ఉమేష్‌గౌడ్, అనంత్‌రెడ్డి, విఠల్, హర్పాల్‌సింగ్, కవిత, అసవరి, హేమనళిని, సుజాత, చంద్రకళ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డికి గుణపాఠం తప్పదు



ఫిర్యాదు చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

దుండిగల్: హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి మరోసారి సీఎంపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కాంగ్రెస్ కార్యకర్తలు గట్టి గుణపాఠం చెబుతారని టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి హెచ్చరించారు. ఆదివారం కౌశిక్ రెడ్డిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ కాంగ్రెస్ నాయకులు దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి హయాంలో రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి దిశగా పయనిస్తోందన్నారు. అలాంటి నాయకుడిపై అనుచిత వాఖ్యలు చేయడం తగదన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు యాదిరెడ్డి, బండ నరసింహ, మైసిగారి శ్రీనివాస్, రంగారెడ్డి జిల్లా మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ముత్యంరెడ్డి, జక్కుల మల్లేష్, స్టేట్ ఎగ్జిక్యూటివ్ క్యాంపెనింగ్ కమిటీ మెంబర్ నరసింహారావు, పరశురాంగౌడ్, సదానంద, సాధుయాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

ఎంపీ ఈటల రాజేందర్



పార్టీ డివిజన్ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎంపీ ఈటల రాజేందర్ తదితరులు

బాలానగర్: కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఆదివారం బాలానగర్‌లో బీజేపీ బాలానగర్ డివిజన్ కార్యాలయాన్ని ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కిరణ్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కంచి మహేందర్, కూకట్‌పల్లి నియోజకవర్గ బీజేపీ ఇన్‌చార్జి మాధవరం కాంతారావు, మల్లారెడ్డి, నర్సిరెడ్డి, శంకర్‌రెడ్డి, రమేష్, శివరంజని తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేపై విమర్శలు సరికాదు



సమావేశంలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

కూకట్‌పల్లి: హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావుపై వార్డు స్థాయి ఎన్నికల్లో కూడా గెలవని కాంగ్రెస్ నాయకులు విమర్శించడం సరికాదని బీఆర్ఎస్ బాలాజీనగర్ డివిజన్ అధ్యక్ష, కార్యదర్శులు సీహెచ్. ప్రభాకర్ గౌడ్, వెల్ది వెంకటేష్ చౌదరి అన్నారు. ఆదివారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. కార్పొరేటర్ స్థాయి కూడా బండి రమేష్‌కు లేదని ఎద్దేవా చేశారు. నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఆపదొస్తే గుర్తుచ్చే వ్యక్తి మాధవరం కృష్ణారావు అని అన్నారు. బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేసే వారు నిత్యం ప్రజల్లో ఉండే ఎమ్మెల్యేను విమర్శించడం సిగ్గు చేటన్నారు. ఇకనైనా చౌకబారు విమర్శలు మానుకోవాలని సూచించారు. సమావేశంలో కె. పవన్ కుమార్, పాతూరి గోపి, భాస్కర్, కిరణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌ను కలిసిన నూతన కమిటీ



కార్పొరేటర్‌తో శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు

ఆల్విన్‌కాలనీ: శేరిలింగంపల్లి నియోజకవర్గం, వివేకానందనగర్ డివిజన్‌లోని శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ సభ్యులు ఆదివారం కార్పొరేటర్ మాధవరం రోజాదేవిని కలిశారు. నూతన కమిటీ సభ్యులకు కార్పొరేటర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీలో ఏమైనా సమస్యలు ఉంటే వాటిని తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు కె. శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ఎస్.ఎల్.ఎన్. రెడ్డి, కోశాధికారి ఏ. కిషోర్, అడ్వైజర్ సత్తయ్య, మాజీ ప్రెసిడెంట్లు మురళీ మోహన్, ఎం. ప్రవీణ్‌కుమార్, మురళీ గౌడ్, కమిటీ సభ్యులు మురళీ కృష్ణ, నవీన్ కుమార్, నరసింహాచారి, మహేష్, ప్రవీణ్, ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం



చింతల్: ఆయా సబ్ స్టేషన్లలో పరిధిలో సోమవారం ఉదయం 10 నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా సరఫరాను నిలిపివేస్తున్నామని బోయిన్‌పల్లి ఏడీఈ శ్రీకాంత్ ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. 33/11 కేవీ ఐడీపీఎల్ సబ్ స్టేషన్ వండర్ ప్లాస్టిక్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఎస్‌వీసీఐ బాలానగర్, సాక్షి ప్రింటింగ్ ప్రెస్, బాలానగర్ మెయిన్ రోడ్స్, వండర్ ప్లాస్టిక్స్, జై దుర్గా స్టీల్, రెడ్డి స్టీల్, హిందుస్థాన్ పెట్రోల్ బంక్ లైన్ తదితర ప్రాంతాలు, ప్రాగా టూల్స్ సబ్ స్టేషన్ రాజ్ ఫుడ్స్ ఫీడర్ పరిధిలో గిరి నగర్, టీడీపీ ఆఫీస్, శ్రీనివాస టవర్స్, గురుమూర్తి నగర్, ఏపీహెచ్‌బీ కాలనీ, విజయ్‌కృష్ణ అక్రేడ్, సౌజన్య నగర్, సుమిత్ర నగర్, బీజేఆర్ నగర్, రంగారెడ్డినగర్, మధ్యాహ్నం 2:30 గంటల నుంచి సాయంత్రం 5:30 గంటల వరకు ఐడీపీఎల్ సబ్ స్టేషన్ సాక్షి యూజీసీ ఫీడర్ పరిధిలో ఎస్‌వీసీఐఈ, బాలానగర్, సాక్షి ప్రింటింగ్ ప్రెస్, స్టీల్ సప్లయర్స్, ఏపీ టెట్ టవర్స్, హోం స్టీల్స్, అగర్వాల్ స్టీల్స్, మెఘా ఇంజనీరింగ్ తదితర ప్రాంతాలు, మధ్యాహ్నం 2:30 నుంచి 4 గంటల వరకు ప్రాగా టూల్స్ సబ్ స్టేషన్ ఎల్‌అండ్‌టీ ఫీడర్ పరిధిలో గాంధీనగర్ మెయిన్ రోడ్డు, గాంధీ నగర్ పారిశ్రామికప్రాంతం, సీఐఈ గాంధీ నగర్, ఎల్ అండ్ టీ వేంకటేశ్వర, హెచ్ఎంటీ సబ్ స్టేషన్ శ్రీ సాయి కాలనీ ఫీడర్ పరిధిలో భగత్‌సింగ్ నగర్, గాంధీనగర్, శ్రీసాయి కాలనీ, రంగానగర్, చంద్రనగర్, చింతల్ తదితర ప్రాంతాలు, సాయంత్రం 4 నుంచి 5:30 గంటల వరకు ప్రాగాటూల్స్ సబ్ స్టేషన్ ఇండో స్వింగ్ ఫీడర్ పరిధిలో అస్‌బెస్టాస్ కాలనీ, రసూల్ ఫార్మా ఇండస్ట్రీస్ ఏరియా, ప్రగతి ప్యాక్, ఏబీ కాలనీ మెయిన్ రోడ్డు, రంగారెడ్డి నగర్, లాస్ట్ బస్టాప్, నెహ్రూ నగర్, ఐడీపీ గాంధీనగర్, ఐడీపీ కూకట్‌పల్లి తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, వినియోగదారులు సహకరించాలన్ని ఏడీఈ శ్రీకాంత్ కోరారు.

పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటాం

కార్పొరేటర్ సబిహా బేగం



కార్యకర్తను పరామర్శిస్తున్న కార్పొరేటర్ సబిహా బేగం తదితరులు

కూకట్‌పల్లి: కార్యకర్తలకు పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని అల్లాపూర్ డివిజన్ కార్పొరేట్ సబిహా బేగం అన్నారు. ఆదివారం డివిజన్ పరిధిలోని రామారావునగర్‌కు చెందిన కార్యకర్త నరసింహకు ఇటీవల గుండె శస్త్ర చికిత్స జరిగి ఆయన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నాడు. విషయం తెలుసుకున్న కార్పొరేటర్ ఆదివారం ఆయన నివాసంలో పరామర్శించారు. కార్యక్రమంలో బీసీ సెల్ అధ్యక్షులు నాగుల సత్యం, సంక్షేమ సంఘం అధ్యక్షుడు వెంకట యాదవ్, నాయకులు రాంరెడ్డి, సంజీవ పటేల్, రాజు చారి, సాంబశివ, ముత్తార్, సత్యనారాయణ యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

యువత స్వయం ఉపాధిని ఎంచుకోవాలి

మియాపూర్: డివిజన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో ఆదివారం కార్ కేర్ సర్వీస్ సెంటర్‌ను ఎమ్మెల్యే గాంధీ ప్రారంభించారు. యువత స్వయం ఉపాధి రంగాలను ఎంచుకుని ఎదగాలన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్‌రావు, నాయకులు గంగాధర్, ప్రసాద్, శివ, నరేష్, చందు పాల్గొన్నారు.

ఉచిత న్యాయ సహాయ శిబిరం



శిబిరంలో పాల్గొన్న సుప్రీం కోర్టు న్యాయవాది హర్షిత, హైకోర్టు న్యాయవాది విజిత్ వర్మ

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి వివేక్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం ఉదయం వీవీ లా అసోసియేట్స్, లీగల్ క్రాఫ్ట్ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సహాయ శిబిరాన్ని నిర్వహించారు. సుప్రీం కోర్టు న్యాయవాది హర్షిత, హైకోర్టు న్యాయవాది విజిత్ వర్మ, శ్రీనివాస్, కృష్ణ మోహన్, భారతి, క్రాంతి తదితరులు పాల్గొని ఉచితంగా న్యాయ సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా విజిత్ వర్మ మాట్లాడుతూ.. న్యాయ శిబిరాన్ని ప్రతి నెలా నిర్వహిస్తామని తెలిపారు. చట్టపరమైన కేసులను న్యాయవాదులను నియమించుకోవడానికి సామర్థ్యం లేకపోతే, అటువంటి వారికి ఈ ఉచిత న్యాయ సలహా శిబిరాలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఇటువంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విజిత్‌వర్మను వివేక్ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ముత్యపాక శ్రీను అభినందించారు. కార్యక్రమంలో వినోద్‌గౌడ్, సుధ, భగవంత్ రెడ్డి, సతీష్, శ్రీకాంత్ జూకంటి తదితరులు పాల్గొన్నారు.

రోడ్లు ఇలా.. ప్రయాణం ఎలా?

- వర్షాలతో గుంతలమయం
- వాహనదారులకు తప్పని తిప్పలు



గాజులరామారంలోని ఎమ్మెల్యే కార్యాలయానికి వెళ్లే రోడ్డులో..



ఐడీపీఎల్- బాలానగర్ రోడ్డులో నాలా కల్వర్ట్ కుంగిన దృశ్యం

చింతల్: ఇటీవల కురిసిన వర్షానికి ప్రధాన రోడ్లు గుంతలమయంగా మారాయి. మరి కొన్ని చోట్ల రోడ్లు కుంగిపోతున్నాయి. ఐడీపీఎల్ నుంచి బాలానగర్‌కు వెళ్లే దారిలోని ఆదర్శనగర్ బస్టాప్ సమీపంలో గురుమూర్తి నగర్ తదితర బస్తీల నుంచి వచ్చే నాలా కల్వర్టు సమీపంలో వెళ్తుంది. కాగా ఈ బస్టాప్ సమీపంలో ఉన్న కల్వర్టుపై గొయ్యి ఏర్పడింది. దీంతో వాహనదారులు వెళ్లేందుకు ప్రమాదకరంగా మారింది. బాలానగర్ నుంచి ఐడీపీఎల్ నర్సాపూర్ మాస్టర్ ప్రధాన రహదారి, జీడిమెట్ల గాంధీ నగర్ తదితర పారిశ్రామిక వాడలకు చెందిన వాహనాలన్నీ ఇక్కడి నుంచి వెళ్లడంతో ఈ రోడ్డు నిత్యం రద్దీగా ఉంటుంది. అదేవిధంగా గాజులరామారంలోని ఎమ్మార్వో కార్యాలయానికి వెళ్లే రోడ్డు గుంతల మయంగా మారడంతో అటుగా వెళ్లే వాహనదారులు, పాదాచారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

ఉచిత ఇంగ్లిష్ మీడియం స్కూల్ ప్రారంభం



స్కూల్‌ను ప్రారంభిస్తున్న పీఏసీ చైర్మన్ గాంధీ



బోనాల్లో పీఏసీ చైర్మన్ గాంధీ తదితరులు

ఆల్విన్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని ఎన్‌టీఆర్ నగర్ కాలనీలోని హోప్ ఆఫ్ హంగర్ సంస్థ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హోప్ ఆఫ్ హంగర్ ఉచిత ఇంగ్లిష్ మీడియం స్కూల్‌ను పీఏసీ చైర్మన్ గాంధీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్‌తో కలిసి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల పిల్లలకు ఉచితంగా ఇంగ్లిష్ విద్యను అందించడం అభినందనీయమన్నారు. హోప్ ఆఫ్ హంగర్ ఉచిత ఇగ్లిష్ మీడియం స్కూల్ ఏర్పాటుకు కృషి చేసిన సంస్థ వ్యవస్థాపకురాలు అలేఖ్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. 1 నుంచి 5వ తరగతి వరకు బోధన ఉంటుందన్నారు. కార్యక్రమంలో వెంకటేశ్వరరావు, రవికిరణ్, నాయకులు ప్రసాద్, మారెళ్ల శ్రీనివాసరావు, శివరాజు గౌడ్, పోతుల రాజేందర్, అనిల్, చంద్రమోహన్ సాగర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల ఉత్సవం

ఆల్విన్‌కాలనీ: కూకట్‌పల్లి డివిజన్ పరిధిలోని దీనబంధు కాలనీలోని పోచమ్మ తల్లి దేవాలయం, మైసమ్మ తల్లి దేవాలయంలో జరిగిన బోనాల ఉత్సవాల్లో పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు నిర్వహించారు.